# రాజకీయం

-కంది రామచంద్రారెడ్డి

శ్రీను ఆయాసంగా పరుగెత్తుకుంటూ వచ్చి చెబుతున్నాడు వసారాలో కూర్చుని పేపర్ చదువుతున్న వెంకయ్యకు. "అన్నా... ఆ గజపతి వర్గం వాళ్ళు రాజుపేటలో మందు విపరీతంగా పోస్తున్నారు. సారా డ్రమ్ములు దించారు. అది పడని వాడికి క్వార్టర్ బాటిళ్ళిస్తున్నారు. జనం అంతా వాడిదగ్గర జాతరకు మూగినట్టు మూగారు.

వెంకయ్య అంటే మామూలు వ్యక్తి కాదు. అధికార పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే. ఈసారి గెలిస్తే మంత్రి పదవి దక్కవచ్చన్న ఆశ మిణుకుమిణుకుమంటోంది. ఎన్నికలలో గెలుపుపై ధీమాగా ఉన్న వెంకయ్యకు, అర్థబలం సమృద్ధిగా ఉన్న గజపతి ప్రత్యర్థి కావడం ఆందోళన కలిగిస్తోంది.

పేపర్ పక్కన పడేసి ఆలోచనో పడ్డ వెంకయ్యకు మరో వైపు నుండి బండిమీద రమణ వేగంగా వస్తుండడం కనిపించింది.

'ఏంట్రా.... ఎందుకంత స్పీడు... ఏం కొంపలు మునిగాయని' వచ్చీరాగానే రమణను ప్రశ్నించాడు.

ఆ గజపతి వాళ్ళు డబ్బు సంచులు దింపారన్నా... రామన్నగూడెంలో ఓటుకు వంద రూపాయలు ఇస్తున్నారు. జనం డబ్బు కోసం ఎగబడుతున్నారు. రమణ చెప్పడం పూర్తి కాకమునుపే రయ్యిన వచ్చి ఆగింది తెల్లమారుతి.

అందరి దృష్టీ అటువైపు మళ్లింది. కారునెంబరు పాతదే. ఎవరొచ్చారో అర్థమైంది. వారు కూడా ఏదో సమాచారం మోసుకొచ్చి ఉంటారన్న అంచనా నిజం చేస్తూ సుబ్బారెడ్డి చెప్పడం మొదలు పెట్టాడు.

సార్... ఆ గజపతి వాళ్ళు రామ్‌నగర్ కాలనీలో ఇంటింటికీ తిరిగి చీరలు పంచుతున్నారు.

వెంకయ్య తల గిర్రున తిరుగుతోంది. గజపతిని కాల్చిపారేయాలన్న కోపం వస్తోంది. 'వాడు డబ్బును నీళ్ళలా ఖర్చు పెడుతున్నాడు. వెంకయ్యను మట్టి కరిపిస్తానంటూ ఎక్కడ పడితే అక్కడ ఛాలెంజ్‌ల మీద ఛాలెంజ్‌లు విసురుతున్నాడు. లక్షలు గుమ్మరించి టిక్కెట్ కొనుక్కున్నాడు. ఏం సాధిద్దామనో... వెధవ...' వెంకయ్య ఆగ్రహంతో ఊగి పోతున్నాడు.

మనసు లోపల మహానదులు పోటెత్తుతున్నా పైకి తొణక్కుండా ఉండడమే రాజకీయమని ఆయన గురువు వెంకారెడ్డి చెప్పిన మాటలు మనసులో మెదలాడడంతో ఆవేశం చప్పున చల్లారింది. ఆలోచన మొదలైంది.

'అన్నా... ఎలాగైనా వాడి దూకుడుకు అడ్డుకట్ట వేయాలి... లేకపోతే మన గెలుపు కష్టం..." అనుచరులు పరిస్థితిని వివరిస్తున్నారు.

'బెల్లమున్న చోటే ఈగలు ముసురుతాయి. డబ్బు సంచులు విప్పాడు కదా! అలాగే ఎగబడతారు. జనం తెలివి మీరారు. ఎంత సేవ చేసిందీ లెక్కలేదు... రాత్రనక, పగలనక ఏ సాయం చేసిందీ గుర్తుండదు. ఎన్నికలొస్తే ఎవడు పచ్చనోటు పంచి పెడితే వాడి పంచన చేరుతారు... ఛీ! అయినా పరుగులు పెట్టనీ... ఎంతదూరం ఆ పరుగు? వాడి దూకుడుకు ఎలా కళ్ళెం వేయాలో నాకు బాగా తెలుసు? వెంకయ్య ముఖంలో ధీమా ప్రదర్శిస్తున్నాడు.

ఐదేళ్ళలో అసెంబ్లీతో పాటు మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొన్న అనుభవం ఆయనది. ఏ సమయంలో పచ్చనోట్లు పంచాలి... ఏ వర్గాన్ని ఎలా దువ్వాలి... ఎవరి దూకుడుకు ఎలా ముకుతాడు వేయాలి... అన్నీ అనుభవపూర్వకంగా నేర్చుకున్నాడు.

'ఎలక్షన్లు ఇంకా వారమున్నాయ్...

అప్పుడే పంపకాలు ప్రారంభిస్తే ఎంత ఖర్చవుతుందిరా... అయినా ఇప్పుడు తీసుకున్న వాడికి ఎన్నికల రోజు వీడిచ్చింది గుర్తొస్తుందా?" వెంకయ్య అనుచరులకు ధైర్యం నూరిపోస్తున్నాడు.

'ఒరేయ్ యాదగిరి... నువ్వు మన కారు తీసుకుని ఫొటోగ్రాఫర్‌ను, విలేఖర్లందరినీ కారులో ఎక్కించుకొని వాడు డబ్బు, మందు పంచిపెట్టే అన్ని ఏరియాలకు తీసుకెళ్లు. విలేఖర్లందరితో నేను ఫోన్ చేసి మాట్లాడతా... నువ్వు కారులో వెళ్ళు'.

❖❖❖

'ఓట్లు కొనేందుకు గజపతి ప్రయత్నాలు - పొంగిపొర్లిన మద్యం, డబ్బు, మహిళలకు చీరల గాలం' పత్రికలలో పతాక శీర్షికలు కళకళలాడాయి.

జిల్లా రాజకీయ వర్గాల్లో ఆ వార్తలు గుబులు రేపాయి. పెనుసంచలనమయ్యాయి.

వెంకయ్య వ్యూహం ఫలించింది. పోలీస్, స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌ల నిఘా పెరిగింది. పత్రికల వార్తలతో గజపతి తన పంపకాలకు ఫుల్‌స్టాప్ పెట్టక తప్పింది కాదు.

ఎక్కడ ఇద్దరు పిచ్చాపాటిగా మాట్లాడుకున్నా రాజకీయాలే ప్రధానాంశమవు తున్నాయి.

'ఎవరు గెలుస్తారు...? ఎంత మెజారిటీ వస్తుంది"

వెంకయ్యా...? గజపతా..?

'అయినా ప్రజలేడ ఎన్నుకుంటున్నారు నాయకుణ్ణి. డబ్బు కదా ఎన్నుకునేది. ఎవరు ఎక్కువ లక్షలు ఖర్చు పెడితే వారిదే గెలుపు. డబ్బుంటే చాలు... ఎవరు పడితే వాళ్ళు వెనకాముందూ ఆలోచించకుండా రాజకీయాల్లోకి దిగుతున్నారు. ఇదీ వ్యాపారమై పోయింది. డబ్బు, మద్యం, దొంగోట్లు.... వీటితోనే రాజకీయాలు నిండి పోయాయి' ఓ యువకుడు కాఫీ హోటల్లో రాజకీయాలపై అనాసక్తి ప్రదర్శించాడు.

ఎన్నికలంటే ఎవరికి పండుగ కాదు. జెండాలు మోసేవాళ్ళకు... సున్నాలు కొట్టే వాళ్ళకు... బ్యానర్లు రాసే వాళ్ళకు.. అచ్చు గుద్దేవాళ్లకు... పోస్టర్లు అంటించే వాళ్ళకు... కార్యకర్తలకు... పేద ఓటరుకు... కష్ట జీవులకు.... వీరందరూ ఎన్నికలు కోరుకునే వారే.

❖❖❖

ఒకరికొకరు పోటీపడి నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలు, ర్యాలీలు, ఇంటింటి ప్రచారాలతో ప్రచార ఘట్టం రసవత్తరమైంది. ఎన్నికల ప్రక్రియ క్లైమాక్స్‌కు చేరుకుంది. ఇక పోలింగ్‌కు మూడు రోజులే గడువు.

ప్రతిపక్ష పార్టీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. పార్టీ పెట్టిన వాహనాల్లో జనం తండోపతండోలుగా తరలి వచ్చారు.

రాష్ట్రంలో ప్రతిపక్ష నేత ప్రసంగం మొదలు పెట్టాడు. ప్రియమైన ప్రజలారా... నేను చెప్పేదేమిటంటే అధికార పక్షం వాళ్ళు పురుగులు, నురుగులు, ఏమెరుగని వట్టి చేటపెయ్యలు. ఇంకా గోడమీద నీడలు, చేతకాని వాజెమ్మలు... ప్రజల సొమ్ము దోచుకుతినే దగుల్బాజీలు... మీరు మళ్ళీ గెలిపిస్తే మిమ్మల్ని అమ్మడానికి సిద్ధంగా ఉన్న మాయల మరాటీలు... అంటూ ఆవేశపడి అధికార పార్టీపై తిట్ల తుఫాను కురిపిస్తున్నాడు. పక్కనే ఉలుకూ, పలుకూ లేకుండా జీవం లేని కొయ్యబొమ్మలా ప్రజలకు దండం పెడుతూ నిల్చున్నాడు గజపతి. కూలీ డబ్బులు ఇచ్చారని రాఘవాపురం నుంచి రామయ్య లారీ ఎక్కి మీటింగ్‌కొచ్చాడు. మైకులో పెద్దాయన ఏం

## వేసవిలో విద్యార్థులు

**వే**సవిలో విద్యార్థులు
పురివిప్పే నెమళ్లు
గూళ్ల నుంచి ఒక్కసారి
ఎగిరిపోవు గువ్వలు
ఆనందం విరిసేలా
మోగే చిరుమువ్వలు
ఉల్లాసంగా గగనంలో
దూసుకుపోయే జువ్వలు
హోమ్ వర్కులూ మార్కులూ
రేంకులూ అన్నీ మరచి
వినోదాల లోకంలో
విహరించే విద్యార్థుల
విహార యాత్రలు
అంబరాలు తాకే
వినోదాల సంబరాలు

-బద్ది నాగేశ్వరరావు

మాట్లాడాడో అర్థం కాక ఆయన బుర్ర తిరిగిపోయింది.

ప్రతిపక్ష పార్టీకి దీటుగా మరుసటి రోజు అధికార పక్షం బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు చేసింది. గ్రామాల్లోకి లారీలు పంపింది.

తమకు రెండు రోజులు కూలీ ఇస్తే గాని మీటింగ్‌కు రామని రాఘవాపురం ప్రజలు తేల్చేసారు. దీనితో వెంకయ్య అనుచరులు యాదగిరి, శ్రీనులు ఖంగుతిన్నారు.

"తుంటిమీద కొడితే మూతిపళ్ళు రాలే రోజులొచ్చాయి. మీటింగ్‌లో పాల్గొనడానికి కూడా డబ్బులు డిమాండ్ చేస్తున్నారంటే గెలిచిన వాడు

## కాలం విలువ

నేను జీవితాన్ని కలగన్నాను
నిట్టూర్పుల నిద్రావస్థలో
నిరాశా నిస్పృహల నడినిశిలో
నేనొక్కణ్నే...
నా జీవితాన్ని కలగన్నాను
అన్నీ తెలిసినట్లున్నా
ఏమీ ఎరుగని వెర్రితనం
అంతా నన్ను గుర్తించినా
ఇంకా ఎవరో గుర్తించాలనుకునే తాపత్రయం
నన్ను నన్నుగా బ్రతికనివ్వడం లేదు
నిన్న మొన్నగా నన్ను "నేను"గా
గుర్తించని మార్గంలో
నా తిరోగమనానికి కారణం
నిష్ప్రయోజన యోజనం
ఏ బోధి వృక్షం క్రిందవ్వగలదు
నాకు జ్ఞానోదయం!?
ఏ మత గ్రంథం అందించగలదు
నాకు మానసిక ధైర్యం!?
నిజమే...
నా భవిష్యత్తు చీకటై కనిపించేసరికి
తెలిసింది నేనో భగ్న ప్రేమికుణ్ణని...
చేజారిపోయింది గతమని...
పారేసుకున్నది జీవితమని...

-పాయల మురళీకృష్ణ

సంపాదించుకోక ఏం చేస్తాడు... యాదగిరన్నా 'వెంకయ్యగారికి ఫోన్ చెయ్యి" అన్నాడు శ్రీను.

చివరకు రెండు రోజుల కూలీ సాధించుకుని రాఘవాపురం ప్రజలు లారీ ఎక్కారు. అందులో రామయ్య కూడా ఉన్నాడు.

ఒక్క వదవితో లక్షలు వెనకేసుకోవాలనుకుంటాడు నాయకుడు. ఒక్క ఎలక్షన్‌తో 'పై కొచ్చే'యాలనుకుంటారు కార్యకర్తలు. ఆ ఒకటి, రెండు రోజులైనా కడుపు నిండా తిండి తినాలనుకుంటాడు పేద ఓటరు.

బహిరంగ సభకు జనాన్ని అత్యధికంగా తరలించడంతో అధికార పార్టీ సఫలమైంది. మీటింగ్ ప్రారంభమైంది. పార్టీ అధినేత ఆకాశమే హద్దుగా హామీల జల్లులు కురిపిస్తూ... అరచేతిలో వైకుంఠం చూపిస్తూ తన ప్రసంగ పాఠాన్ని వినిపిస్తున్నాడు.

జనంలో ఒకడు లేచి అయ్యా...! మా మద్దిరాల చెరువు... చెప్పడం పూర్తి కాక మునుపే అధినేత అందుకున్నాడు. పెద్దమనిషీ! నాకు తెలుసు. మీ చెరువు ఎండి పోయిందని... తిండి గింజలకు కష్టమవుతుందని. ఎన్నికల్లో మా పార్టీకి మళ్ళీ ఓట్లు వేసి గెలిపించండి. వర్షాలు కురిసి చెరువు నిండే వరకు మీ గ్రామస్థులందరికీ ఉచిత భోజన సదుపాయం కల్పిస్తాం అన్నాడు. అయ్యా! మా పల్లెలో ఇస్కూలు లేదు. మరొకడు అందుకున్నాడు. మీ పల్లెల్లో తెలుగు మీడియమే కాదు. ఇంగ్లీషు మీడియం స్కూల్ కూడా పెడతా. కంప్యూటర్, ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పిస్తా. ఇంజనీరింగ్ కాలేజి కూడా మంజూరు చేస్తా. ఇలా హామీల వర్షం కురిపిస్తుంటే జనం తడిసి ముద్దయ్యారు. ప్రజలు నేలమీది నుంచి లేచి గాలిలో తేలియాడుతున్నారు.

❖❖❖

ప్రాణం - ఎంత చిన్నదో, అంత పెద్దది. సంపన్నులకు అది ఎక్కడుంటుందో తెలియదు కానీ పేదలకు మాత్రం కడుపులో ఉంటుంది. గంజిపోస్తే నిలుస్తుంది... పొయ్యకపోతే పోతుంది. ఎన్నికలంటే తన కడుపుకు వైభోగమొచ్చిందని ఆనంద పడతాడు.

ప్రచార ఘట్టం పరిసమాప్తమైంది. వెంకయ్య వాళ్ళు అర్ధరాత్రి కార్లలో పల్లెలకు చేరారు. సీట్ల కింద ఉన్న డబ్బు సంచులు తీసారు. సీసాలతో ఓటర్ల కళ్ళు జిగేల్ మని పిస్తున్నారు. ఎవడికి డబ్బు... మందు పంచితే వర్కవుట్ అవుతుందో వెంకయ్యకు బాగా తెలుసు... పంపకాన్ని తన అనుచరులతో జోరుగా కొనసాగిస్తున్నాడు.

'అన్నా... అన్నా' రమణ ఆయాసంగా పరుగెత్తుకొచ్చాడు. 'ఏమైందిరా?'

"మన శివారెడ్డి గారు లేరు... ఘోరం జరిగిపోతుందన్నా"

"ఏమైందో చెప్పు"

"ఆ గజపతికి అమ్ముడుపోయాడన్నా... చిన్నగూడెం వాళ్ళందరికీ ఆ గజపతి గుర్తుకే ఓటేయమని చెబుతున్నాడు".

ఆ సమాచారం వెంకయ్యను షాక్‌కు గురి చేసింది.

అబ్బ... అంత దారుణానికి ఒడిగట్టాడా...? ఎంతకు బరి తెగించాడు. నిన్నటి దాకా పెద్ద మనిషని, ఎంతలా గౌరవించాను. ఎంత మర్యాదగా చూసుకున్నాను. పనికి ఆహార పథకం నంజుకు తినమని 10 లక్షల రోడ్లిస్తిని... మంచిగున్న రోడ్లకే మళ్ళీ ప్రపోజల్ పెట్టి శాంక్షన్ చేయిస్తిని. మట్టి చల్లి రోడ్లు అయ్యాయనిపించినా బిల్లు లిప్పిస్తిని. ఇంకేం చేస్తారెవరయినా... పచ్చనోటు వాసన చూపిస్తే చాలు దాని వెనక స్మశానానికయినా వెళ్ళేరకం. ఇటువంటి వాళ్ళను పెంచి పెద్దచేసినందుకు... నన్ను నేను అనుకోవాలి. సరే అందరూ చిన్నగూడెం పదండి.

బండ్లు తీయండి... ఆదేశాలు జారీచేశాడు.

రెండు సుమోలు, రెండు కార్లు చిన్నగూడెం వైపు రయ్యిన దూసుకు పోతున్నాయి.

వేయికి పైగా ఓట్లున్న చిన్నగూడెం గ్రామంపై గట్టిపట్టున్న శివారెడ్డికి గాలం వేసి లాగగలిగాడు గజపతి. ఆ ఊర్లో శివారెడ్డి కుటుంబీకుల మాటను అంతా 'గీత'లా భావిస్తారు. అందుకే వెంకయ్య గుండె మండుతోంది. కనీసం ఏడెనిమిది వందల ఓట్లు కళ్ళముందు పోతుంటే మనసెలా ఊరుకుంటుంది.

వేగంగా వెళ్ళిన వాహనాలు ఊరి నడిబొడ్డున ఆగాయి. అంతరాత్రి కూడా ఓట్ల కోసం 'ఒట్లు' వేయించుకుని మందు, డబ్బు ఇచ్చే కార్యక్రమం కొనసాగిస్తున్నాడు శివారెడ్డి. ఆయన పక్కనే గజపతి తన అనుచరులతో ఉల్లాసంగా ఉన్నాడు.

వెంకయ్య వర్గీయులు దాడులకు పాల్పడేందుకు వచ్చినా దీటుగా ఎదుర్కొనేందుకు గజపతి ముందే వ్యూహం రచించాడు. కర్రలు, కత్తులతో ఆవేశంగా ముందుకురికారు వెంకయ్య మనుషులు.

కాసేపటి తర్వాత –

చిన్నగూడెం రక్తపు మడుగయింది. ఎంతమంది తలలు పగిలాయో లెక్కేలేదు. ఘర్షణలో వెంకయ్య అనుచరులు రమణ, యాదగిరి ఇద్దరి కుడిచేతులూ తెగిపడ్డాయి.

✤✤✤

ఆరు నెలల తర్వాత

రాష్ట్ర అటవీ శాఖా మంత్రి వెంకయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గజపతి, మండల పార్టీ అధ్యక్షుడు శివారెడ్డిలు కలిసి వాహనం నుండి కిందికి దిగారు. రాజకీయం రంగులు మారింది. ఇప్పుడు వీరు ముగ్గురూ ఒకే పార్టీ. మొండి చేతులతో రమణ, యాదగిరిలు వీరికి స్వాగతం పలికారు. అసలు ఎలక్షన్లు దేనికోసం? జనం కోసమా? నాయకుల కోసమా? పేదోడికి కూడు గుడ్డ, నీడ కల్పించే దానికోసమా? పెద్దోళ్ళు పదవులు పంచుకోవడం కోసమా? వాళ్ళ మనసులలో ప్రశ్నలు సుడులు తిరుగుతున్నాయి. ■

## కవిత

షడ్రుచుల విందులో
కరివేపాకు తీసి పారెస్తావా
రసరసాల పత్రికలో
కవిత పేజీ త్రిప్పేస్తావా
అయితే నువ్వేంటి మిస్సవుతున్నావో
కవి అయిన డాక్టరునడుగు

–గుడిమెట్ల గోపాలకృష్ణ